# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 29 ఆగష్టు 2023 — 8 పేజీలు


## శిక్షణ కలెక్టర్‌ల క్షేత్రస్థాయి పరిశోధన



2 లో..


**- హాజరైన లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

**పెంబి, ప్రభాతవార్త :** పెంబి మండలంలో శిక్షణ ఐఏఎస్ అధికారుల క్షేత్రస్థాయి పరిశోధన సోమవారం ప్రారంభం అయింది. దీనికి లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు హాజరు కాగా ఆదివాసి సాంప్రదాయాలైన గోండుగుస్సాడీ...

- మల్ల గుల్లాలు పడుతున్న అధికారులు
- తిరిగి వెళుతున్న రుణమాఫీ నిధులు
- సమగ్ర సమాచారం లేదని చేతులెత్తేస్తున్న బ్యాంకు అధికారులు
- అయోమయానికి గురవుతున్న అన్నదాతలు

## మార్గదర్శకాల్లో స్పష్టత కరువు

వివరాలు 2 లో..




**మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త :** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా రుణమాఫీ ప్రక్రియ సాగుతుంది. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో బ్యాంకర్లు తీవ్ర అయోమయం గురవుతున్నారు. గత 15 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో జారీ చేయాల్సిన మార్గదర్శకంలో స్పష్టత లేకపోవడంతో అటు బ్యాంకర్లు, ఇటు సంబంధిత అధికారులు త్రీవ గందరగోళం గురి కావడంమే కాకుండా రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు. వాస్తవంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. అందుకు సంబంధించిన ఆర్థిక శాఖ సైతం నిధులు విడుదల చేసే ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. పంట రుణాలు పొంది డిసెంబర్ 11, 2018లోపు తిరిగి బ్యాంకులకు చెల్లించని రూ.1లక్ష రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలను నాలుగు దఫాలుగా రతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అందుకు...

వివరాలు 3 లో..

## ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు

2లో...

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్
- ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ



**నస్పూర్, ప్రభాతవార్త** ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని ఏసిసి ప్రాంతానికి చెందిన ఎస్.శ్రీనివాస్ తాను ప్రస్తుతం ఇంటర్నేట్ సెంటర్ నిర్వహిస్తున్నానని, మీ-సేవ కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఏసిసి ప్రాంతానికి చెందిన బి.శ్రావణ్ కుమార్ తాను ప్రభుత్వ జివో.58 క్రింద భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఈ విషయమై పరిశీలించాలని....






ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

వివరాలు 2 లో..

## సెప్టెంబర్ 15లోగా హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- ప్రభుత్వ లక్ష్యాలను వేగవంతం చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులకు సకాలంలో అందించి లబ్ధిచేకూరేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. సోమవారం రోజు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్....

## సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు

▶▶ జిల్లా కలెక్టర్లు, అధికారుల పనితీరు అభినందనీయం

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త** ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో ఆసరా పెన్షన్లు, తెలంగాణకు హరితహారం, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, నోటరైజ్డ్ భూముల క్రమబద్ధీకరణ, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మీ, కారుణ్య నియామకాలు ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపులో భాగంగా......

# ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు

నస్పూర్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని ఏసిసి ప్రాంతానికి చెందిన ఎస్.శ్రీనివాస్ తాను ప్రస్తుతం ఇంటర్నెట్ సెంటర్ నిర్వహిస్తున్నానని, మీ-సేవ కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఏసిసి ప్రాంతానికి చెందిన బి.శ్రావణ్ కుమార్ తాను ప్రభుత్వ జివో.58 క్రింద భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, ఈ విషయమై పరిశీలించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం శెట్‌పల్లి గ్రామానికి చెందిన బండ నర్సింహులు, జాగటి వెంకయ్య తమకు నర్సింగాపూర్ శివారులో ఈసలింగ్ భూమి ఉందని, ఇట్టి భూమిని ఇతరులు ఆక్రమించుకొని పట్టా చేసుకున్నారని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ ఆరీంజ




సమర్పించారు. జిల్లాలో ఏండ్లుగా పని చేస్తున్న 2వ ఎఎన్ ఎంలను క్రమబద్ధీకరించాలని గత 13 రోజులుగా ఆందోళన చేస్తున్నామని, తాము అందిస్తున్న సేవలను గుర్తించి తమను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏఎన్‌ఎంలు మంజుల, తులసి, పద్మ, సత్యవతి, తిరుమలలు దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి రైల్వే రడగంబాల బస్తీకి చెందిన నేపూరి మాధవి తనకు చెన్నూర్ పట్టణంలోని గెర్రెకాలనిలో గల భూమిని కబ్జా చేసి చేపట్టిన అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపి వేయాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను భేఖాతరు చేస్తూ జరుగుతున్న నిర్మాణ పనులను నిలుపుదల చేసి, సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకొనొ, తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ఏరియా శ్యాంనగర్‌కు చెందిన ఎం.రాజేశ్వరి తాను నివసించే ప్రాంతంలో మురుగుకాలువ వ్యవస్థ కారణంగా తన ఇంట్లో నుండి మురుగునీరు వెళుతుందని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మున్సిపాలిటీలోని 4వ వార్డు కౌన్సిలర్ బెడికె లక్ష్మీ తన వార్డులో గల ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన వేల్పుల అపూర్వ తాను పిజి వరకు చదువుకున్నానని, తాను ఏదైనా చిన్న ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో దాదాపు 60 దరఖాస్తులు అందాయని, వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ీ సంబంధిత శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా చర్యలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి** హరితహారం, వెనుకబడిన తరగతులు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, నోటరైజ్డ్ భూముల క్రమబద్ధీకరణ, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మీ, కారుణ్య నియామకాలు ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన లక్ష్యాన్ని సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని, స్వతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపులో భాగంగా చేపట్టిన 1కోటి మొక్కల దశాబ్ది, సంపద వనాల లక్ష్య సాధనలో జిల్లా కలెక్టర్ల కృషి అభినందనీయమని అన్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు పెంచిన సొమ్ముతో కలిసి అర్హత దివ్యాంగ ఆసరా పెన్షన్లకు అందజేయాలని, ఎవరైనా పెన్షనారు మృతి చెందినట్టయితే సంబంధిత వ్యక్తి భార్యకు అందించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిశీలించి అర్హుల జాబితాను ఆమోదం కోసం పంపిచాలని ఆదేశించారు. 2వ విడత గొర్రెల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని, వెనకబడిన తరగతుల కులవృత్తుల వారికి, మైనార్టీలకు 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గృహలక్ష్మీ పథకం అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పూర్తి చేసి అర్హుల జాబితాను అప్లోడ్ చేయాలని తెలిపారు. నోటరైజ్డ్ స్థలాల క్రమబద్ధీకరణకై ప్రభుత్వ మేరకు జివో 84ను విడుదల చేయడం జరిగిందని, ఈ పథకానికి దరఖాస్థుల స్వీకరణకై విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి, వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన విచారించి క్రమబద్ధీకరణ చేపట్టాలని తెలిపారు. జిఓ 59 క్రింద ఇప్పటికీ నోటీసులు అందుకున్న వారి నుండి క్రమబద్ధీకరణ కొరకు నిర్ణయించిన ప్రభుత్వ రుసుము మొత్తాన్ని జమ చేసేలా చర్యలు చేపట్టాలని, కారుణ్య నియామకాలను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపులో భాగంగా జిల్లాకు కేటాయించిన దశాబ్ది, సంపద వనాల లక్ష్యాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగ ఆసరా పెన్షనారులకు ప్రభుత్వం పెంచిన 1వేయి రూపాయలతో కలిసి 4వేల 16రూపాయల



సంబంధిత ప్రొసిండింగ్స్ జిల్లాలో 19వేల 95 మంది లబ్దిదారులకు అందించడం జరిగిందని, మైనార్టీలకు అందించే 1లక్ష రూపాయల ఆర్థిక సహాయం పథకంలో జిల్లాలో 100 మంది లబ్దిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గృహలక్ష్మీ పథకంలో భాగంగా జిల్లాలో 50వేల 51 దరఖాస్తులు వచ్చాయని, పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జివో 59క్రింద భూముల క్రమబద్ధీకరణ కొరకు అర్హుల నుండి ప్రభుత్వ రుసుము వసూలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సబావత్ మోతిలాల్, బి.రాహుల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణ కలెక్టర్‌ల క్షేత్రస్థాయి పరిశోధన

పెంబి, ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :**పెంబి మండలంలో శిక్షణ ఐఏఎస్ అధికారుల క్షేత్రస్థాయి పరిశోధన సోమవారం ప్రారంభం అయింది. దీనికి లాల్ బహుదూర్ శాస్త్రి నేషనల్ అకాడమి డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు హాజరు కాగా ఆదివాసి సాంప్రదాయాలైన గోండుగుస్సాడీ నృత్యాలతో వారికి మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణ అధికారులు పెంబి మండలంలో వారం రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఇక్కడి ప్రజల జీవన విధానం, అలవాట్లు, ఆచార సంప్రదాయాలను, వారికి ఉన్న సమస్యలు తెలుసుకుని తద్వారా భవిష్యత్తులో ఏ విధంగా నడుచుకోవాలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉన్నా మొహమాటం పడకుండా గ్రామంలో పర్యటిస్తున్న ఐఏఎస్‌లకు తెలియజేయాలని, వారికి సహకరించాలని ప్రజలను కోరారు. తమకు అప్పగించిన బాధ్యతలను గ్రామస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని శిక్షణ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సుధాకర్, ఎంపివో రత్నాకర్, పెంబి గ్రామ సర్పంచ్ పూర్ణ చందర్‌గౌడ్, వైస్ ఎంపిపి గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అనిల్, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు దళిత బంధు వర్తింపజేయాలి

## - ఎమ్మెల్యే దాసరికి ప్రెస్‌క్లబ్ సభ్యుల వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి ప్రెస్‌క్లబ్ సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను జర్నలిస్టులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్ కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ అర్హులకు పథకం వర్తించే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో బందెల రాజశేఖర్, శివ చారి, కుమ్మరి ముకేష్, జిలకర రమేష్, తూర్పాటి శ్రీనివాస్, మోదుంపల్లి సాగర్ తదితరులున్నారు.

# మార్గదర్శకాల్లో స్పష్టత కరువు

మంచిర్యాల ప్రతినిధి ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించని చందంగా రుణమాఫీ ప్రక్రియ సాగుతుంది. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో బ్యాంకర్లు తీవ్ర అయోమయం గురవుతున్నారు. గత 15 రోజులుగా వ్యవసాయ రైతాంగం తీసుకున్న రుణమాఫీ నిధులను బ్యాంకు ఖాతాలో జమ చేసే ప్రక్రియకు ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది. గత నాలుగేళ్లుగా రుణమాఫీ నిధుల కోసం నిరీక్షణ చేసిన అన్నదాతల ఆశలు ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో చిగురించినట్లు అయింది. ఆశయం ఎంతో మంచిది అయినప్పటికీ అధికారుల ఆలసత్వంతో రుణమాఫీ పథకం అమలు చేయడంలో జారీ చేయాల్సిన మార్గదర్శకంలో స్పష్టత లేకపోవడంతో అటు బ్యాంకర్లు, ఇటు సంబంధిత అధికారులు త్రీవ గందరగోళం గురి కావడంమే కాకుండా రైతులను అడిగే సందేహాలకు నివృత్తి చేయాల్సిన లీడ్ బ్యాంకు అధికారులు సైతం తమ వద్ద స్పష్టత లేదని చేతులెత్తేస్తున్నారు. వాస్తవంగా ఈనెల 3న రాష్ట్ర ముఖ్యమంత్రి రుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు స్పష్టత ఇచ్చారు. అందుకు సంబంధించిన ఆర్థిక శాఖ సైతం నిధులు విడుదల చేసే ప్రక్రియకు పచ్చ జెండా ఊపింది. పంట రుణాలు పొంది డిసెంబర్ 11, 2018లోపు తిరిగి బ్యాంకులకు చెల్లించని రూ.1లక్ష రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వం ప్రకటించిన పంట రుణాలను నాలుగు దఫాలుగా రతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. తొలుత రూ.25వేల లోపు, రెండో దఫా రూ.25 వేల నుంచి రూ.50 వేల లోపు, మూడో దఫా రూ.50 వేల నుంచి రూ.75 వేల లోపు, నాలుగో దఫా రూ.75 వేల నుంచి రూ.1లక్ష లోపు రైతులందరి పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ కరోనా వైరస్ పంజా విసిరిన తరుణంలో రాష్ట్ర ఆర్థిక ఖజానా పరిస్థితి ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రుణమాఫీ ప్రక్రియకు కొంత ఆలస్యం జరిగిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నప్పటికీ ఇటీవల రుణ మాఫీ నిధుల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వ్యవసాయ రైతాంగం కొండంత ఆనందంలో మునిగితేలారు. దీనికి తోడు రైతుబంధు తరహాలో రుణమాఫీ నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం అందుకు భిన్నంగా బ్యాంకర్లు రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తుండడంతో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. వాస్తవంగా ప్రభుత్వం తొలి విడత మాఫీ చేసిన రూ.25 వేల లోపు రుణాలు పొందిన అనేక మంది రైతుల నిధులు అందక నాలుగేళ్లుగా నిరీక్షణ చేసిన నేటికి ప్రభుత్వం మాఫీ చేసిన రూ.99,999లు రుణాల జాబితాల్లో కూడా పేర్లు గల్లంతు కావడంతో లబోదిబోమంటున్నారు. దీనికంతటికి ప్రధాన కారణం పంట రుణాలు తీసుకొని వాయిదాల ప్రకారం తిరిగి చెల్లించి క్రెడిట్ లిమిట్ మేరకు రుణాల పెంచుకున్న తరుణంలో కొన్ని బ్యాంకులు కొత్త క్రాప్‌లోను ఖాతాలను తెరవడం ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా 2018 డిసెంబర్ 11లోపు పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని 1 లక్ష లోపు రుణాలు పొందిన రైతుల వివరాలను పాత అప్పు ఖాత వివరాలతో వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వడంతోపాటు ఏవో పోర్టల్‌లో బ్యాంకర్లు పొందరుపరిచారు. పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటీ ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించిన దర్శకాలు జారీ చేయకుండా సంబంధిత అధికారులకు కనీసం అవగాహన లేకుండా రైతుల ఖాతాల్లో నగదులను జమ చేస్తాడని పట్ల క్షేత్రస్థాయిలో తీవ్ర గందరగోళ పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా 1లక్ష లోపు పంట రుణాలమాఫీని, ఏ పారదర్శకతతో అమలు చేస్తున్నారో, వాటీ ప్రమాణాలు బ్యాకర్లకు తక్షణమే జారీచేసి వాయిదా మీరకుండా నిజాయితీగా బ్యాంకులో తీసుకున్న రుణాలను చెల్లించిన రైతులకు సకాలంలో రుణమాఫీ నిధులను జమ చేస్తే భవిశ్యత్తులో బ్యాంకులపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో చోటు చేసుకుంటున్నా గందరగోల పరిస్థితులపై లీడ్ బ్యాంకు అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసి ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ నిధులు సజావుగా రైతుల ఖాతాల్లో ఎల జమ చేయిస్తారో వేచి చూడాల్సిందే..

# సెప్టెంబర్ 15లోగా హరితహారం లక్ష్యాన్ని పూర్తిచేయాలి

**- ప్రభుత్వ లక్ష్యాలను వేగవంతం చేయాలి**

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*




ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు అర్హులకు సకాలంలో అందించి లబ్ధిచేకూరేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లకు సూచించారు. సోమవారం రోజు హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆసరా పెన్షన్లు, తెలంగాణకు హరితహారం, బీసీలకు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, నోటరీ భూముల క్రమబద్ధీకరణ, గొర్రెల పంపిణీ, గృహలక్ష్మి, కారుణ్య నియామకాలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. సెప్టెంబర్ 15 లోగా జిల్లాలకు కేటాయించిన హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలియజేశారు. దశాబ్ది సంపద వనాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. ఆసరా పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా తక్షణమే పరిశీలించి అర్హుల జాబితాను ఆమోదం కోసం పంపించాలని సీఎస్ సూచించారు. రెండవ విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలన్నారు. బీసీ కులవృత్తుల వారికి, మైనార్టీలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా త్వరితగతిన పంపిణీ పూర్తి చేయాలన్నారు. గృహ లక్ష్మి పథకం కింద ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తిచేసి అర్హుల జాబితా అప్లోడ్ చేయా లని సీఎస్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు హరిత హారంలో ఆయా శాఖలకు జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, రెండవ విడత గొర్రెల పంపిణీ, దళితబంధు, గృహలక్ష్మి పథకం, బీసీ కుల వృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం, లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

## బీజేపీలో భారీ చేరికలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ నియోజకవర్గం సోన్ మండల కేంద్రం, మామడ మండలం కిషన్‌రావు పేట్, దిలావర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రోజు మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రఎడ్డి సమక్షంలో కాషాయం గూటికి చేరాఉ. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్‌రెడ్డి, సరికెల గంగన్న, మార గంగారెడ్డి, భూపతిరెడ్డి, వీరేష్, శైలేశ్వర్, బాపురెడ్డి, నరేష్, హైమద్, మక్కన్న, నర్సయ్య, అశోక్, బాలకృష్ణ, మామిడాల సంతు, అమృత్, పోశెట్టి, కంతి రవి, రాజేశ్వర్, శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండో ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి

*ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



రెండో ఏఎన్ఎంలను ఎలాంటి షరతులు లేకుండా రెగ్యూలర్ చేయాలని ఏఐటీయూసి నాయకులు డిమాండ్ చేశారు. రెండో ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరింది. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలతో పాటు వివిధ రకాల ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలని లేని పక్షంలో ఉద్యోమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రతీరోజు 30 రకాల ఆన్‌లైన్ వర్క్స్ చేస్తూ ఏఎన్ఎంలు అనారోగ్యానికి గురవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి జిల్లా ప్రధాన కార్యదర్శి భోగె ఉపేందర్, సీపీఐ జిల్లా కార్యదర్శి భద్రి సత్యనారాయణ, ఏఐఓఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవ, ఏఐటీయూసి జిల్లా ఉపాధ్యాక్షుడు పిడుగు శంకర్, తెలంగాణ ఏఎన్ఎంల యూనియన్ (ఏఐయూటిసి) రాష్ట్ర నాయకురాలు వసంత, జిల్లా అధ్యక్షురాలు సంతోషి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుణ్యవతి, ఉపాధ్యాక్షులు భాగ్య,రజిని, ప్రచార కార్యదర్శి కమల, భూదేవి, ప్రమీల, కోశాధికారి సునిత, ఏఎన్ఎంలు తిరుమల, మీనా, రాధ, పద్మ, సునీత, రాజేశ్వరితో పాటు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*



ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం రోజు నూతన సమీకృత కలెక్టరేట్ భవనంలో ప్రజాఫిర్యాదుల విభాగంలో ప్రజలు తమ సమస్యలను దరఖాస్తుల రూపంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్‌కి అందజేశారు. ప్రజలు తమ సమస్యలను తెలపడానికి సమీకృత కలెక్టరేట్‌కు భారీగా తరలివచ్చారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారులు వెను వెంటనే పరిష్కరించాలన్నారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని సంఘం అధ్యక్షులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా ఎరువులను పంపిణి చేస్తాం

*ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :*



రైతుల అవసరానికి సరిపడా ఎరువులను పంపిణి చేయనున్నట్లు ఎంపీపీ మల్లికార్జున్ తెలిపారు. సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు పంపిణి చేసి ఎరువులను ఈదులవాడ, రౌటసంకెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్‌తో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు రైతులు ఇబ్బంది పడకుండా చూడడమే తమ లక్ష్యమన్నారు. ఎరువులను సరైన సమయంలో తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మౌలిక వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రుకుం ప్రహ్లాద్, సర్పంచ్ భీమేష్, కిష్టయ్య, నాయకులు మధుకర్, దేవబ్రహ్మం, దాసరి మల్లేష్, ప్రభాకర్, గజ్జల కోటేశ్వర్, రైతులు పాల్గొన్నారు

## నిర్మల్ వార్త

## జెండా గల్లి నవయుగ యూత్ అధ్యక్షులుగా సాయికృష్ణ ఎన్నిక

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



సారంగాపూర్ మండల కేంద్రంలోనఇ జెండా గల్లీ కాలనీలో నవయుగ యూత్ నూతన కమిటీని సోమవారం రోజున కాలనీవాసులు, యూత్ సభ్యులు, కలిసి ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా సాయి కృష్ణ, ఉపాధ్యక్షులుగా సామల భూమేష్, క్యాషియర్ పోతన్న, రైటర్ శ్రీకాంత్‌లను ఎన్నుకుని శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు సాయికృష్ణ మాట్లాడుతూ నా వంతు కృషిగా ఎల్లవేళలా జెండా గల్లీ కాలనీ వాసులకు సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గంగాధర్, మల్లేష్, నరేష్, రంజిత్, శేఖర్, శ్యామ్, శ్రావణ్‌కుమార్, కూనపుల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కడెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల పర్యటన

*కడెం, ప్రభాతవార్త :*



కడెం మండలంలోని కొత్త మద్దిపడగ, లక్ష్మిసాగర్ తాండ, లింగాపూర్ గ్రామాలలో కడెం కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేవెళ్లలో జరిగిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ గురించి గ్రామ ప్రజలకు తెలిపారుమీ కార్యక్రమంలో పడిగెల భూషణ్, చాంద్‌ఫాషా, భూమన్న, రాజన్న, చింతం రాజన్న, ముస్కు రాజు, బోదస్ రాజన్న, ముసుకు దేవరెడ్డి, నర్సయ్య, కొమ్ముల శ్రీను, దానవేణి బుచ్చన్న, షేక్ సుభాన్, భుక్య రమేష్, కృష్ణరెడ్డి, కొమ్ముల గంగారెడ్డి, శాలలోకన్న, దుమ్మ రాజేశ్వర్, సుమన్, అంబాజీ, నాయక్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక గురుకుల బాలికల పాఠశాల జాంలో ఫర్‌గర్ల్స్ క్యాంపు

**- పాల్గొన్న ప్రిన్సిపాల్ రామ కళ్యాణి**

*సారంగాపూర్, ప్రభాతవార్త :*



ఈ క్యాంపులో ఆడపిల్లలు కౌమార దశలో వచ్చే సమస్యలు వాటిని ఎలా ఎదుర్కొనాలి, బాలికల హక్కులు, ఎక్కువల్ అబ్యూస్ నుంచి తమను తాము కాపాడుకోవడం ఎలా బాహ్య సౌందర్యం కంటే అంత: సౌందర్యం ఎలా పెంపొందించుకోవాలని, ఆడపిల్లగా పుట్టడం ఎంత అదృష్టమో లాంటి విషయాలపై హర్ పరిచెయ్ అనే ఆర్గనైజేషన్ వారు ఆరుగురు కౌన్సిలర్‌లతో ఈ 10 రోజులు అవగాహన కల్పిస్తారన్నారు. నిజామాబాద్ రీజియన్‌లో గల 10 పాఠశాలలకు చెందిన 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ ఆకాంక్ష, మైనా, రాజ్యలక్ష్మి, తదితరులు శిక్షణ ఇస్తున్నారు. ప్రిన్సిపాల్ రామకళ్యాణి, క్యాంపు కోఆర్డినేటర్‌గా పర్యవేక్షణ చేస్తున్నారు.

# ఓటమి భయం తోటే కోవర్టు డ్రామా

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి పట్టణంలో చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సొతుకు సుదర్శన్ ఏర్పాటు చేసిన ప్రెసన మీట్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. గత రెండు రోజుల క్రితం బాల్క సుమన్ చెన్నూర్ బహిరంగ సభలో వేదికపై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ వాళ్లు అంతా మనవాళ్లే, అక్కడక్కడ కాంగ్రెస్ కార్యకర్తలను అదొకటి ఇదొకటి అంటున్నారు. వారిని మనం ఏమీ అనవద్దని, వారు అంతా మనవాళ్లే నాలుగు రోజులు ఆగితే అంతా మన పార్టీలోకి వస్తారు. బోర్లకుంట వెంకన్న ఎలా వచ్చారో, అలాగే వాళ్ళు కూడా వస్తారు. వారిని నేనే పంపిచాను. అంటూ ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు మానుకోవాలి. అని చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సొతుకు సుదర్శన్ అన్నారు. ఎమ్మెల్యేని నేను సూటిగా ఒక విషయం అడుగుతున్నాను. మా కాంగ్రెస్ పార్టీలో కోవర్టు అంటూ ఇటు తిరగే వాళ్ళు ఎవరు కూడా లేరు. కేవలం మీరు భయపడుతూ ఓడిపోతానని, భయంలో మా కార్యకర్తల పైన లేనిపోని అబండాలు వేస్తున్నారు. మీకు తెలియని విషయం మీ బీఆర్ఎస్ పార్టీలోనే కోవర్టులు ఉన్నారు. అన్న సంగతి ముందుగా మీరు తెలుసుకోండి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సొతుకు సుదర్శన్, మంచిర్యాల జిల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్, ఉపాధ్యాక్షులు ఎండి పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి వీరస్వామి, అల్లం శంకర్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాయి, కిరణ్, రాజు, మొదలగు వారు పాల్గొన్నారు.

## శుద్ధమైన తాగునీరు అందించేందుకు చర్యలు

**-శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేని ఉద్యోగులు నివాసాలకు శుద్ధమైన తాగునీరు అందించేందుకు యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం సీతారంపల్లి గోదావరి ఇంటెక్ వెల్‌లో 20లక్షల రూపాయల వ్యయం గల 5వ నూతన 190 హెచ్‌పి మోటార్ పంపును జనరల్ మేనేజర్(సివిల్) సూర్యనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జీయం మాట్లాడుతూ ఇంటెక్ వెల్ నుండి రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్స్ వరకు నూతన పైప్ లైన్‌ను ట్రయల్ రన్ చేసినట్లు తెలిపారు. 6.6కిలోమీటర్ల నూతన పైప్‌లైన్‌లో 2కిలోమీటర్ల నూతన పైప్‌లైన్ ట్రయల్ రన్ చేయడం చాలా సంతోషకరమని సెప్టెంబర్ చివరి వరకు 6.69 కిలోమీటర్ల పైప్‌లైనన ద్దారా నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ ఏజియం(సివిల్) నవీన్, డీజియంలు (సివిలన) శివరావు, ఆనంద్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్) సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షునిగా పల్లె నర్సింగ్

మందమర్రి, ప్రభాతవార్త

చెన్నూర్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యఓఉనిగా పల్లె నర్సింగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాల మహానడు మందమర్రి పట్టణ అధ్యక్షునిగా నియమించారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జైభీమ్ సైనిక్ దళ్ అధ్యక్షుడు ఆశాది పురుషోత్తం ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు తోగరి సుధాకర్, జూపాక సుధీర్, మొదలైన నాయకులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పల్లె నర్సింగ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో చెన్నూర్ నియోజకవర్గ పదవీ ఇచ్చినందుకు దీనికి సహకరించిన అందరికి నా ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకం రవీందర్, పైడి మల్ల నర్సింగ్, వెల్లురు శ్రీనివాస్, నాగుల దుర్గయ్య, గొర్రె రాజెంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నస్పూర్, ప్రభాతవార్త



రాష్ట్రంలో మీసేవ నిర్వాకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌కు తెలంగాణ మీసేవ జాయింట్ యాక్షన్ కమిటీ(జాక్) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మీ సేవలో పహాని సర్వీస్‌ను పునరుద్ధరించాలని, కమీషన్లు పెంచాలని, అన్యువల్ మెయింటెనెన్స్ ఛార్జెస్ పూర్తిగా తొలగించా లని, మీ సేవ నిర్వాహకుల కుటుంబాలకు ఆరోగ్య భీమా వర్తింప చేయాలని కలెక్టర్‌ను కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మంచిర్యాల జిల్లా మీసేవ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ, మీ సేవ నిర్వాకులు తిరుపతి, రవీందరన, శ్రావణ్ కుమార్, నరేందర్, ప్రసాద్, సతీష్, రమేష్, శ్రీనివాస్, గణేష్ తదితరులు ఉన్నారు.

## జనాభా ప్రాతిపదికన బీసిలకి అన్ని రంగాల్లో సమాన వాటా ఇవ్వాలి

ఆసిఫాబాద్ రూరల్ , ప్రభాతవార్త :

జనాభా ప్రాతిపదికన బీసిలకి రాజకీయ, ఆర్థిక సామాజిక రంగాల్లో సమాన వాటా ఇవ్వాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నార్ రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ మండలంలోని అంకుసాపూర్‌తో పాటు పలు గ్రామాలను బీసిల చైనత్య యాత్రలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తుందని , బీసిలలోని కేవలం కొన్ని కులాలకు మాత్రమే లక్ష రూపాయలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. బీసిలకి వెంటనే 10 లక్షల రూపాయలు బీసి బంధు ప్రకటించాలని డిమాండ్ చేశ్వారు. బీసిల ఓట్లతో గెలిచిన ప్రభుత్వాలు తమను లెక్కచేయకుండా వ్యవసహిస్తున్నాయని ఆరోపించారు. దాని కోసం ప్రతీ యువకుడు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడువు ప్రణయ్,రైతు అధ్యక్షుడు మారుతి పటేల్, బీసి యువజన సంఘం ఆసిఫాబాద్ డివజిన్ అధ్యక్షుడు బొట్టుపల్లి ప్రశాంత్, బీసి సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, ఆడె సాగర్, గ్రామ పటేల్, యువకులు మహిళలు, ఉన్నారు.



మంచిర్యాల వార్త

## మృతుని కుటుంబానికి 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**-బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్**

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఓసిపిలో మే 8న జరిగిన ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన అట్కపురం రాజయ్య కుటుంబానికి 30లక్షల నష్టపరిహారం చెల్లించాలని బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. ఈఅ మేరకు సోమవారం మృతుని కుటుంబ సభ్యులతో కలిసి ఓసిపిలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజేపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజయ్య మృతి చెంది రెండు రోజులు గడుస్తున్నప్పటికి కాంట్రాక్ట్ కంపెనీ సీఆర్ఆర్, సింగరేణి యాజమాన్యం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. సీఆర్ఆర్, సంస్థకు గ్రూప్ ఇన్సూరెన్స్ లేకుండా నిబంధనలు ఉల్లఘించి కాంట్రాక్ట్ పొందిందని అన్నారు. సీఆర్ఆర్ సంస్థకు గ్రూప్ ఇన్సూరెన్స్ ఉండి ఉంటే మృతి చెందిన రాజయ్యకు ఇన్సూరెన్స్ వర్తించలేదని అన్నారు. సింగరేణి యాజ మాన్యం చొరవ తీసుకొని మృతుని కుటుంబానికి నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసు కోవాలని, మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. బాధిత కుటుంబానికి 10వేల రూపా యలు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు పేరం రమేష్, సత్రం రమేష్, కుర్రే చక్రి, సందీప్, మద్ది సుమన్, అమిరిషెట్టి రాజు, సతీష్, కొండ వెంకటేష్, సిరికొండ రాజు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

**-శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి**

నస్పూర్, ప్రభాతవార్త



ఉద్యోగుల మౌలిక సదుపాయాల కల్పనకు సింగరేణి యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి అన్నారు. సోమవారం ఏరియాలోని కృష్ణ కాలనీలో సుమారు 20లక్షల రూపాయలతో ఆధు నీకరించిన కమ్యూనిటీ హాల్‌ను జనరల్ మేనేజర్(సివిల్) సూర్య నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ఉద్యోగుల సంక్షేమం, మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని, ఇందులో భాగంగా కమ్యూనిటీ హాల్స్, హాస్పిటల్స్ ఆధునికీకరిస్తున్నట్లు తెలిపారు. కృష్ణ కాలనీ కమ్యూనిటీ హాల్స్‌లో అన్ని వసతులు ఏర్పాటు చేశామని, వివాహాది శుభాకార్యాలకు నిర్వహించుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. త్వరలో నస్పూర్ కాలనీలో మరోక మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు సురేందర్ రెడ్డి, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ క్వాలిటీ ఏజియం(సివిల్) నవీన్, డీజీయంలు(సివిల్) శివరావు, ఆనంత్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ఎక్కామ ప్రారంభం

బెజ్జూర్, ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలోని శివాలయంలో దేవాంగ సంఘం ఆధ్వర్యంలో ఎక్కామ (భజన కార్యక్రమం)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యంత పవిత్రమైన శ్రావణమాసాన్ని పురస్కరించుకుని వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు క్షేమంగా ఉండాలని ఎక్కామాను ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బెనికి శ్యాంసుందర్, పూజారి గురుదత్త, భజనపరులు శేఖర్, రాజమౌళి, చంద్రమౌళి, కేదారి, బాపు, సత్తయ్య, కొండయ్య, శంకర్, సత్తయ్య, శివయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# బీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మికి ఘనస్వాగతం

### జైనూర్‌లో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ

జైనూర్ , ప్రభాతవార్త :

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా కోవలక్ష్మికి కేటాయిస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆమె మొదటిసారిగా సోమవారం జైనూర్ మండల కేంద్రానికి రావడంతో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్‌లు, నాయకులు, అభిమానులు భారీ మోటర్ సైకిల్‌తో ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని కాలేజ్ కూడా నుండి ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీఆర్ఎస్ అభ్యర్థి కోవలక్ష్మికి శాలువాలతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఎమ్మెల్యేని విధంగా నిలుపేదల కోసం గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనక యాదవ్‌రావు, ఎంపిపి కుమ్ర తిరుమల విశ్వనాత్, సిర్పూర్‌ఎంపీపీ తొడసం భాగ్యలక్ష్మి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్ యాదవన, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీమ్‌రావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కుంర భగవంతరావు, సిర్పూర్ యు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తొడసం ధర్మారావు, గూడమామడ ఎంపిటిసి ఆత్రం జుగాది రావు, సప్రంచ్‌లు మెస్రం పార్వతి లక్ష్మణ్, కుమ్రం శ్యామ్‌రావు, మెస్రం రాహుల్, కినక రామ్సు, గారులే గుణజి, సవిత, రాందాస్, మ్సెం నాగోరావు, పుసం రాము, కుమ్ర కేశవరావు, ఉయిక రమాకాంత్, బీఆర్ఎస్ నాయకులు జాడి రవీందర్, అజ్జులాల, ఖదీర్, గెడెం లక్ష్మణ్, పుసం రాము, కర్యాకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్లపైన పశువులు ఉంటే కఠిన చర్యలు తప్పవు



సిర్పూర్ (టి) , ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) గ్రామ పంచాయతీ పరిధిలోని పెట్రోల్‌పంప్ ఎస్టీ కాలనీ మెయిన్‌రోడ్డు మీదుగా గొల్లవాడ బస్టాండ్ రోడ్డు, డౌనల్ ఏరియా, గోవింద్‌పూర్‌ల ప్రధాన రోడ్డుపై నిత్యం ఆవులు, ఎద్దులు, మేకలు రోడ్ల పైన ఉంటున్నాయి. ఈ పశువుల వలన వాహనదారులు ఇబ్బదులు పడుతున్నారు. రోడ్డుపైన పశువులు ఉండడం వలన రోడ్డు యాక్సిడెంట్లు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రధాన రోడ్లపై పశువులు నిద్రించడంతో ఇప్పటికే కొన్ని రోడ్డు ప్రమాదాలు జరిగిన సందర్భాలు ఉన్నాయి. కావున ఈ ఆవులు, ఎద్దులు, మేకల యజమానులు వాటిని తమ తమ ఇండ్లలో కట్టేసుకోవాలి, లేని యెడల గ్రామ పంచాయతీ బంజర్ దొడ్లో వేయబడును. అతే కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్ తెలిపారు.

## ఆరే సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని



సిర్పూర్(టి) , ప్రభాతవార్త :

సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సోమవారం రోజుల మండల కేంద్రంలోని ఆరెసంఘం సభ్యులు సమావేశం నిర్వహించుకొని సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను ఆరె సంఘం మండల అధ్యక్షుడు చనకపూరి శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు ఎలిముల శంకర్, మండల ఉపాధ్యాక్షులు శ్యామ్ రావు, చౌదరి మడుగు ,బోయ రమేష్, ధర్మారావు, భగనవాన్, కిషన్, దివాకర్, గణేష్, విశ్వనాథ్, తుకారాం, శంకర్, సత్యవాన్, తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ కాలనీ రహదారిని ప్రారంభించిన జడ్పీ వైస్ చైర్మన్



కాగజ్‌నగర్ టౌన్ , ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మిస్తున్న కాలనీకి వాసవీ కాలనీ అని నామరణం చేయగా వారి ఆధ్వర్యంలో నిర్మించిన వాసవీ కాలనీకి రహదారిని సోమవారం జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వైశ్య సంఘం అధ్యక్షుడు గుల్బం చక్రపాణి, కాగజ్‌నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గరిపెల్లి గోపాల్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలువేరు సత్యనారాయణ, మైలారపు మురళీదర్, కాసన్‌గుట్టు వెంకటరమణ, చిలువేరు సుధాకర్,రాచకొండ నాగేశ్వర్‌రావు, కొలిపాక కృష్ణమూర్తి, పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం కమిటి సభ్యులు పలువురు వ్యాపారులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాధిముబాకర్ వరం లాంటింది

### జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి



జైనూర్ , ప్రభాతవార్త :

నిరుపేద ఆడపడుచులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ వరంలాంటిందని జిల్లా జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి నఅఅన్నారు. జైనూర్ మండాలనికి చెందిన 40 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు మంజూరు కాగా ఆమె సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కనకయాద వ్‌రావు, ఎంపీపీ కొమర తిరుమల విశ్వనాథ్, వైస్ ఎంపిపి లక్ష్మణ్ యాదవ్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు మడావి భీంరావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కుమ్ర భవగవంతరావు, ఎంపీడిఓ ప్రభుదయ డిప్యూటీ తహసీల్దార్ మడావి చిత్రు, ఎంపిటిసిలు ఆత్రం జుగాది రావు, బినినూర్ అజ్జులాల, రుఖ్యాబి, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, శ్యామ్‌రావు, రాహుల్, రాథోడ్, సవిత రాందాస్, గునాజీ, కేశవరావు, రాము, బీఆర్ఎస్ నాయకులు అంబాజిరావు, రవీందర్, లక్ష్మణ్, ఖదీరన, పవార్ తిరుపతి, అఫ్రోజ్‌ఖాన్, లబ్దిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ హాజరు సమయ ప్రకారం నమోదు చేయాలి



కెరమెరి , ప్రభాతవార్త :

బయోమెట్రిక్ హాజరును సమయం తప్పనిసరిగా నమోదు చేయాలని నోడల్ అధికారి ఆడే ప్రకాష్ అన్నారు. సోమవారం కెరమెరి మండలంలోని ఖైరి, అర్వాడ, కెలి బి ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించి పాఠశాలలోని విద్యార్థుల హాజరు రిజిస్టర్‌లు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్లు పరిశీలించి జరిగా నమోదు చేయాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్ తొలిమెట్టు కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించాలని, శిక్షణలో తెలుసుకున్న మెలుకువలు తరగతి గదుల్లో అమలు చేయాలని కోరారు. ఖైరి పాఠశాలలోని విద్యార్థులకు అగ్గిపుల్లలని ఆధారం చేసుకుని వివిద రకాల ఆకృతులను గురించి బోధిస్తున్న ఉపాధ్యాయులను అభినదించారు. పిల్లలో జ్ఞాన సంపర్తి పెరిగేలా, వినూత్నంగా బోధన కొనసాగించాలని చెప్పారు. బోధనలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ఒరవడులను అందిపుచ్చుకుని మన ప్రభుత్వ బడులను బాగుచేయాలని కోరారు.

## ఆశావర్కర్లకు పారితోషికం రూ. 18 వేలు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి

### సీఐటియూ మండల కన్వీనర్ కుడికెల ఆనంద్‌రావు

కరెమెరి , ప్రభాతవార్త :

కెరమెరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 32 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం నిర్వహించిన ఆనేక ట్రైనింగ్‌లు పొందారు. రిజిస్టర్ రాయడం, సర్వేసు చేయడం ఆన్‌లైన్ పనిచేయడం, థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులు గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సైప్ల చేస్తున్న మందులను ప్రజలకు అందిస్తున్నారు. తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారు. వీటితో పాటు గర్భిణి, బాలింతలు, చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు సేవలందిస్తున్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనా నియంత్రణలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారు. అనేక పనులు ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నది ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పనిచేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తున్నది. ఇంత పనిచేస్తున్న ఆశాలకు కేవలం రూ. 9,750లు పారితోషకాలు మాత్రమే చెల్లిస్తుంది. ఆ పారితోషకాలు పరిసోక ఆనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశలకు పారితోషికాలను రూ. 18 వేలకు పెంచిన పిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు కోరుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు రూ. 18 వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలి. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు అరుణ, సవిత్రబాయి, పద్మ బాయి, కాన్నిబాయి, కళావతి, రంభబాయి, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్ వార్త

# ఎమ్మెల్సీకవితను కలిసిన అనిల్ జాదవ్



**నేరడిగొండ, ప్రభాతవార్త:**
ఎమ్మెల్సీ కవితను సోమవారం మర్యాద పూర్వకంగా బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ కలిశారు. అనంతరం కృతజ్ఞత భివందలనాలు తెలిపారు. అదేవిధంగా బోథ్ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శిఖర్ కైలాష్ టెక్డి శివాలయానికి వెళ్లడానికి రోడ్డు కోసం రూ.12కోట్లు మంజూరు చేసినందుకు రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, అటవీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, నేరడిగొండ ఉప సర్పంచ్ దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు బిజేపి కృషి ఎనలేనిది

**-అఖిల పక్షం ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించింది బిజేపినే -కాంగ్రెస్, బిఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**
కాటారం, మల్హర్‌రావు, మహముత్తారం, మహదేవపూర్, పలిమెల ఐదు మండలాలను కలుపుకొని కాటారంను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గతంలో అఖిలపక్షంగా జేఏసీ ఏర్పాటు చేసి అందులో బిజేపి పార్టీ కీలక పాత్ర పోషించిందని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేమే ఉద్యమం చేశామని చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలను, తప్పుడు మాటలతో కాటారం సబ్ డివిజన్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కూడా రెవెన్యూ డివిజన్ అవసరం లేదని, జేఏసీలో భాగస్వాములు కాలేదన్నారు. రెవెన్యూ డివిజన్ తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో ఒకటే ఎజెండాగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు ఈరెండు పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, నాయకులు పూసాల రాజేంద్ర ప్రసాద్, రవీందర్, బొగ్గుల నాగరాజు పాల్గొన్నారు.

## పాగోట్టుకున్న ఫోన్‌ల అప్పగింత

**-పోలీసుల సేవలను అభినందిస్తున్న ప్రజలు**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రంలో ఇటీవల కాటారం మండలకేంద్రానికి చెందిన మంత్రి నరేష్, మొగుళ్లపల్లి మండలం దుబ్యాలకు చెందిన కట్కూరి నిరంజన్ రెడ్డిల మొబైల్ ఫోన్‌లు పొగోట్టుకోగా వాటిని పోలీసులు నూతన టెక్నాలజీతో ట్రెజ్ చేసి కనుగోన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 2మొబైల్ ఫోన్‌లను కనుగొని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ వారికి అప్పగించారు. దీంతో కాటారం పోలీసుల సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**-మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి-రామారావు**

**మహదేవపూర్(కాటారం), ఆగష్టు 28, ప్రభాతవార్త**
మహదేవపూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు నియోజకవర్గం అభివృద్ధి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఎంపిపి బి.రానిభాయి-రామారావు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సోమవారం ప్రకటించారు. మండలంలోని పలుగుల, రాపెల్లికోట గ్రామాల వద్ద మోడల్ బస్సు షెల్టర్‌ల నిర్మాణం కోసం రూ.6లక్షలు, మహదేవపూర్ బేతేస్తా చర్చ్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు రూ.5లక్షలు, కుదురుపల్లిలో సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, మహదేవపూర్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవన్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, బ్రాహ్మణపల్లిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు, సూరారం ఎస్సీ కాలనీ దేవాలయం వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, కాళేశ్వరం ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్, ఎస్టీ కాలనీలె సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం రూ.10లక్షలు, కాళేశ్వరం అంబేద్కర్ వద్ద కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, అన్నారం గ్రామంలో సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఎంపిపి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఇట్టి అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని ఎంపిపి ప్రకటనలో వెల్లడించారు.

## గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని వినతి



**మహముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**
మండలంలోని దౌత్‌పల్లి, దొబ్బలపాడు తండాను రెండు కలిపి నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య నరేష్ నాయక్ ఆధ్వర్యంలో దౌత్‌పల్లి, దొబ్బలపాడు తండా ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిని అందించినట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెండు తండాలు సుమారు 5కిలో మీటర్ల దూరంలో ఉన్న మహముత్తారం గ్రామ పంచాయతీకి వెళ్లడానికి ఇబ్బందులను ఎదుర్కోంటున్నట్లు తెలిపారు. కావున రెండు తండాలను కలిపి నూతన జీపిని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహిళా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సౌజన్య



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**
బిజేపి మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా మెరుగు సౌజన్య నియమితులైనట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిజేపి మంథని నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ సమక్షంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజేపి కాటారం మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. నియామకానికి సహకరించిన బిజేపి మహిళా మోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణీ, మండల, జిల్లా నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారంలో రాగానే గ్రామాల రూపు రేఖలు మార్చేస్తాం

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్**

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే మారుమూల గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చేస్తామని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండలంలోని గౌరపూర్, సాలిగూడ, చిత్తబట్ట, మోహన్ తండగా తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయనకు గ్రామస్తులు డోలు వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముఖాడే ఉత్తం, ఉట్నూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యుం, పట్టణ అధ్యక్షుడు ఎండీ జహీర్, జిల్లా నాయకులు జితేందర్, మానిక్‌రావు, భగవాన్, సోన్‌కాంబ్లే, బాబాసాహెబ్, బాలాజీ పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను సన్మానించిన బ్లూ బీమ్‌యూత్ సభ్యులు



**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**
తలమడుగు మండలానికి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజ్ మోహన్‌ను సోమవారం బ్లూ బీమ్‌యూత్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులకు అన్ని విధాల మా బ్లూ బీమ్ యూత్ సభ్యులు తోడుగా ఉంటారని అధికారులకు ఎల్లవేళలా సహకరిస్తూ ఉంటామని అధ్యక్షులు ప్రేమేందర్ తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లూ బీమ్ యూత్ అధ్యక్షులు ప్రేమేందర్ సభ్యులు చంద్రశేఖర్; ప్రసాద్, సురేష్, ప్రశాంత్, గంగన్న, రాములు, అశోక్, సందీప్, వంశీ పాల్గొన్నారు.

## అనిల్ జాదవ్‌కు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



**నేరడిగొండ,ప్రభాతవార్త:**
మండలంలోని సక్రియనాయకతండా (రాజురా) గ్రామంలో సోమవారం బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బోథ్ నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ని సంప్రదాయబద్ధంగా హారతి ఇచ్చి తమ తమ సంప్రదాయం పాటలు పాడుతూ సక్రియనాయక్‌తండా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో తిరిగి ఏమైన ఇబ్బందులు ఉన్నాయేమో చూసి ఆడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా గ్రామస్తులకు ఏటువంటి ఇబ్బందులు ఉన్న తీరుస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష



ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు, తెలంగాణకు హరితహారం, దశాబ్ది సంపద వనాలు, గొర్రెల పంపిణీ, బీసీ, మైనారీటలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళితబంధు, భూపట్టాల పంపిణీ, సామాజిక భద్రతా, పింఛన్లు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్దీకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఇటీవల చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో లక్ష్యానికి మించి మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. రాష్ట్రంలో తెలంగాణకు హరితహారం కింద నిర్ధారించిన లక్ష్యాన్ని దశాబ్ది సంపద వనాల క్రింద నిర్ధారిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. హరితహారం కింద చేపట్టాల్సిన ప్లాంటేషన్‌ను సెప్టెంబర్ రెండవ వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వీడియాఓ కాన్ఫరెన్స్ నుండి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అడీషనల్ కలెక్టర్ మహేం దర్‌జీ, డీఎఫ్‌వో లావణ్య, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంల సమ్మెకు సంఘీభావం తెలిపిన నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:

ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏండ్ల నుండి పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 15 నుండి ఏఎన్ఎంలు సమ్మెను ప్రారంభించారు. అందులో భాగంగా సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో



ఏకశిల పార్కు వద్ద, వరంగల్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో చేసిన ధర్నా కార్యక్రమంలో నాయిని పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరిక్ష రాయాలని ఇంగ్లీష్‌లో పరిక్ష ఉంటుందని 49 ఉండ్లు నిండిన వారికి అవకాశం కల్పించిందని, రెండు దశాబ్ధాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు రెగ్యూలరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. వెయిటేజ్ కాకుండా వారిని రెగ్యూలరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, టిపిసిసి ప్రధాన కార్యదిర్శ బొంత సారంగం డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కేతిడి దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి తరళిరావలి

**-మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్**



**రాయపర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త**

పాలకుర్తి మండలంలోని వలమిడి గ్రామంలో సుమారు 100 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాల్మిడి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరళిరావాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్ అన్నారు. మండలంలోని బురాన్‌పల్లి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ప్రచార రథాన్ని రైతుబందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ సూదుల దేవేందర్‌తో కలిసి ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ ఇంచార్జి ఎండి నయిమ్, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమన్న, మార్గం సారంగం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ ముఖ్య నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు, కుట్టు మిషన్ ట్రేనర్లు సీఏలు, మహిళలు, కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు ద్వారా ఆదుకోవాలి



ప్రభాతవార్త- హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బందు పథకం వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బందు పథకం ద్వారా ఆర్థిక సమాయం చేయాలని దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక కన్వీనర్ కంకణాల సంతోష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వేతనాలు లేకుండా కేవలం నామమాత్రం లైన్ ఎకౌంట్ మీద ఆధారపడి కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రిక యాజమాన్యం, ఎలక్ట్రానిక్ మీడియా యాజమా న్యాలు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దళిత బందు పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళిత బందు పథకం దళిత జర్నతిస్టులకు అందజేసి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## కేయూ దూరవిద్య పరీక్షలలో 14మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలలో 14మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి 10మంది, వరంగల్ ఎల్‌బీ కాలేజీ పరీక్షా కేంద్రంనుంచి ఇద్దరిని, వరంగల్ ఎఎస్ఎం డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరిని డిబార్ చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

## పరకాల గడ్డను బీసీల అడ్డగా మార్చాలి

**– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు**

**పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ఓటు మనదే, సీటు మనదే అనే నినాదంతో ఓటును బీసీ అభ్యర్థులకు వేసి పరకాల గడ్డను బీసీల అడ్డగా మార్చాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సోమవారం ఆ సంఘం నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేషం గౌడ్ అధ్యక్షతన ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధనక్షుడు బైరి రవి కృష్ణగౌడ్, కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర రాజుగౌడ్ తదితర రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ అలాగే ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరయ్యారు. సింహగర్జనకు బీసీలందరు వేలాదిగా తరళిరావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు 60 శాతం బీసీ అభ్యర్థులకు టికెట్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో



బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతు ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎ.రాజమౌళి, ఏ. నాగరాజు, బి. ఆనందం, టి.రవీందర్, కే. అశోక్‌గౌడ్, టి.శోభారాణి, డి.రజని(రుద్రమ), పి.ఓంకార్, జి.స్వామి, పి.బాలక్రిష్ణ, గొల్కొండ రాజు, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మెను జయప్రదం చేయండి



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1445మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి సెప్టెంబరు 1వ తేదీ నుంచి జరగబోయే 12విశ్వవిద్యాలయాలలో సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ పిలుపునిచ్చారు. సోమవారం యూనివర్శిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 125రోజుల నుంచి విశ్వవిద్యాలయాలలో వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు చేస్తున్నా కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ సమ్మె చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తూర్పాటి వెంకటేశ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ వీణ, సుధీర్, వాణిశ్రీ, యశస్విని, కిషన్, కిరన్, శ్రీజ, సాయితరుణ్, స్వప్న, సాహితి, అర్చన, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సెంటు భూమి ఇవ్వలేని ర్రాష పాలకులకు తగిన బుద్ధి చెప్పాలి

**- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు**

ప్రభాతవార్త- హన్మకొండ:

టిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో పేదలకు సెంటు భూమి ఇవ్వలేని చేతకాని పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కురవి శివారులోని సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెల ప్రధాన కూడలిలో ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అరుణ పతకాన్ని ఎగురవేసి తదనంతరం జరిగిన గుడిసె వాసుల సమావేశంలో మాట్లాడుతూ ఓట్ల జిమ్మిక్కులతో గృహలక్ష్మి, దళితబంధు, బీసీ రుణాల పేరిట హడావుడి చేస్తూ సర్వేలు నిర్వహిస్తూ దొడ్డి దారిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేల సిఫారస్ మేరకు అతి కొద్ది మందికి మంజూరి చేయడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. పదేళ్ల పాలనలో గుర్తుకురాని సంక్షేమ పథకాలు ఓట్ల ముందర ప్రజలను దగాచేసి తమ రాజకీయ గిమ్మిక్కులతో మరొకసారి అధికారం చేపట్టడానికి అడ్డమైనదారులు తొక్కే కుయుతక్తులకు పాల్పడాలని ప్రజలు తమ రాజకీయ చైతన్యముతో తిప్పకొడుతారని తీవ్రంగా విమర్శించారు. పేదలకు జాగదొక్కేవరకు సిపిఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని కేసులను బెదిరింపులకు కమ్యూనిస్టులు భయపడరని నిరంతరం ప్రజల హక్కుల కోసం నిలబడి కలబడతారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్ల సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరుణం రాజన్న, పోగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బూర్గుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, కలగూరు నాగరాజు, అప్పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఫెన్షన్ పంపిణీ

**మహాముత్తారం, ఆగస్టు 28, ప్రభాతవార్త**

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన దివ్యాంగులకు రూ.4016/-ల ఫెన్షన్ పంపిణీ చేసిన సందర్భంగా సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా దివ్యాంగులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల మీనా, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# మా సేవలు ప్రభుత్వానికి గుర్తులేవా...?

**-కాంట్రాక్ట్ ఎఎన్ఎంల పట్ల ప్రభుత్వ విధానం మారాలి**
**-మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలి**
**-జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా**
**-జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

మంచిర్యాల, ప్రభాతవార్త

తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాంయిస్ యూనియన్ (సీఐటీయు) ఆధ్వర్యంలో సమ్మె 13వ రోజున నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ, కార్యలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా



నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను గత 20ఏళ్ళుగా వెట్టి చాకిరి చేయించు కుంటుంది. కనీస వేతనం ఇవ్వ కుండా రాష్ట్ర ప్రభు త్వం కాంట్రాక్టత ఏఎన్ ఎంలకు అన్యాయం చేస్తుందని, కరోనా సమయంలో ప్రజల ప్రాణాలను నిలబెట్టి వారికి వైద్యం అందిస్తే ఈ ప్రపంచమే వైద్య శాఖను గుర్తించిందని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా సేవలను మర్చిపోయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఎఎన్ఎంలను రెద్యులర్ చేయాలి. ప్రభుత్వం స్పందించి మాకు న్యాయం చేయాలని, లేకుంటే మేము చేసే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని, తెలిపారు. ఈ కార్యక్ర మంలో బి.పద్మ యూనియన్ అధ్య క్షురాలు, మంజుల కార్యదర్శి, కవిత, ప్రవీణ, స్రవంతి, శైలజ, రాధా, రాజకుమారి, విజయ



లక్ష్మీ, దివ్య, మీనా, సంధ్య, శంకరయ్య, స్వప్న, జిల్లాలోని అన్ని రకాల కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి టూటౌన్ పోలీసు కస్టడీలో యువకుడు మృతి

**-పోలీసుల దెబ్బలకే అంజయ్య మృతి చెందాడని కుటుంభీకుల ఆరోపణ**
**-మృత దేహాన్ని పరిశీలించిన బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్**
**-న్యాయం చేయాలని జడ్జికి బాధిత కుటుంబీకుల వేడుకోలు**
**-ఫోరెన్సిక్ వైద్యులచే పోస్ట్ మార్టం నిర్వహించాలని పోలీసులను ఆదేశించిన న్యాయమూర్తి**
**-మృతదేహం మంచిర్యాల జిల్లా కేంద్ర మార్చురీకి తరలింపు**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో పోలీసు కస్టడీలో ఉండగానే ఓ యువకుడు అనుమాన స్పదస్థితిలో మృతి చెందాడు. కాగా ఈ సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే రైల్వే స్టేషన్ పెద్దనపల్లి కాలనీకి చెందిన కీర్తి అంజయ్య(24) అనే యువకుడు ఆదివారం ఇంటి వద్ద అతని పెద్ద నాయన కీర్తి లక్ష్మీ నర్సయ్యతో గొడవపడి ఒకరినొకరు కొట్టుకున్నారు. దీంతో అంజయ్య పై బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో లక్ష్మీ నర్సయ్య ఫిర్యాదు చేశాడు. స్పందించిన పోలీసులు అంజయ్యను పోలీసు స్టేషన్కుఉ తీసు వచ్చిన పోలీసులు అతన్ని విచారించారు. మధ్యాహ్నం దాదాపు రెండు గంటల ప్రాంతంలో పోలీసులు అంజయ్యను తీసుకువెళ్లాలని కుటుం భీకులకు ఫోన్ చేసి చెప్పారని పేర్కొన్నారు. అప్పుడు ఎవరు రాలేదు. సాయంత్రం ఉన్నట్టు ఉండి అంజయ్య తను కూర్చున్న కుర్చీ పైనే కుప్పకూలిపోయి మృతి చెందాడు వెంటనే అంజయ్య చనిపోయిన విష యాన్ని పోలీసులు రాత్రి 8గంటల ప్రాంతంలో కుటుంబీలకు ఫోన్ ద్వారా సమా చారం ఇచ్చారు. వెంటనే అంజయ్య మృత దేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు అప్పటికే అంజయ్య మృతి చెందాడని చెప్పగా మృతదేహాన్ని ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈ విషయం సోమవారం పలు మీడియాల్లో వైరల్ కావడంతో జిల్లా డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ బెల్లంపల్లికి చేరుకుని బెల్లంపల్లి ఏసీపీ సదయ్య, రూరల్ సిఐ రాజ్ కుమార్ గౌడ్, టూ టౌన్ ఎస్సై రవికు మార్‌లను వివరాలు అడిగి తెలుసు కున్నారు.



పోలీసులు కొట్టిన దెబ్బలకే అంజయ్య మృతి చెందాడాని అతను మృతికి పోలీ సులే కారణమని మృతుని కుటుంభీకులు ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. దీంతో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిస్థితి ఉధృ తంగా మారింది. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి జూనియర్ సివిలన జడ్జి ముఖేష్ డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఏసీపీ సదయ్యలతో కలిసి మార్చురీకి వచ్చి అంజయ్య మృతదేమాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన అంజయ్య సోదరులు కీర్తి వీరేశం, కీర్తి లక్ష్మణ్, పెద్దనాన కొడుకు కీర్తి వీరేందర్, చిన్నమ్మ కీర్తి అంజమ్మ, అంజయ్య బావ బుర్ర లక్ష్మణ్‌లు మాట్లాడుతు పోలీసులు కొట్టిన దెబ్బలకే అంజయ్య మృతి చెందాడని తగు న్యాయం చేఆయలని న్యామూర్తి ముఖేష్‌కు మొరపెట్టు కున్నారు. స్పందించిన న్యా మూర్తి ముఖేష్ మృత దేహానికి మంచిర్యాల జిల్లా కేంద్రం ఆసుపత్రిలో ఫోరెన్సిక్ వైద్య నిపుణలుల సమక్షంలో మృత దేహానికి పోస్ట్ మార్టం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. దీంతో మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు.

# మంత్రి అల్లోల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నిర్మల్ నియోజకవర్గం బీఆర్ఎస్‌లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, బీజేపీ నాయకులు వంగ భూమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెడ్ల మహేందర్‌తో పాటు నర్సాపూర్ జి, రాంపూర్, దర్యాపూర్, నసీరాబాద్, బీరవెల్లి గ్రామాలకు చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కొండాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో వీరికి మంత్రి గులాభి కండువాలు వేసి పార్టీలోకి




సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో నిర్మల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి మంత్రి సాదర స్వా గతం తెలుపు తున్నా మని అన్నారు. కష్ట సుఖాల్లో తోడుడా ఉంటానని భరోసానిచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మె స్థితిలో లేరన్నారు. రైతులు, పేదల కోసం కాంగ్రెస్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన ఏంటో తెలంగాణ ప్రజలకు తెలుసని అన్నారు.



## కోల్డ్‌ప్రెస్ ఆయిల్ మిషన్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రభుత్వ పథకాలు, రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక ప్రగతి సాధించాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. బట్టిసావర్గామ గ్రామంలో పీఎంఎఫ్ఈ కోల్డ్ ప్రెస్ ఆయిల్ మిల్ యూనిట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు నిర్వాహకులు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం రిబ్బనన కట్ చేసి యూనిట్‌ను ప్రారంభించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ఆర్గానిక్‌పై అవగాహన పెంచుకుంటూ పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందేలా ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ నల్ల రాజేశ్వర్, ఎంపీపీ ఏవాన్; బిక్కి గంగాధర్, డీపీఎం సుగంధ, ఏపీఎం శేఖర్, దర్శనాల రమ్యరేఖ, ఆర్గానిక్ మేనేజర్ దర్శనాల సతీష్, దాసరి రమేశ్ పాల్గొన్నారు.

## కరపత్రాలు విడుదల చేసిన ఎమ్మెల్యే జోగురామన్న

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



పట్టణంలోని ఆదిత్యనగర్ కాలనీలో గల శ్రీ సంకట మోచన హనుమాన్ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని ఎమ్మెల్యే జోగురామన్న సూచించారు. సెప్టెంబర్ 2,3,4 తేదీల్లో విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు జరగనున్న నేపథ్యంలో కార్యక్రమ కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్‌తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇజ్జగిరి నారాయణ, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, కౌన్సిలర్ పవన్‌నాయక్, దశరథ్, దత్తు, పుండాలిక్, రాములు, వంశీ పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో ప్రసవం

**- ఇద్దరు కవలలు.. మగ బిడ్డలే**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామానికి చెందిన సెడ్మకి లక్ష్మిప్రభాకర్‌కు పురిటి నొప్పులతో బాధ పడుతుంది. వీరిని చూసి స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కి సమా చారం ఇవ్వగా వెంటనే తల మడుగులో ఉన్న అంబులెన్ అక్కడికి చేరుకొని పురిటి నొప్పులు పడుతున్న ఆ మహిళను అంబులెన్స్‌లో ఎక్కించు కొని పైలెట్ రాకేష్ ఈఎంటీ సాయి నాథ్‌లు చేరుకొని చికిత్స చేస్తూ వెంట వెంటనే రిమ్స్‌కు రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే లక్ష్మీ ఇద్దరు బిడ్డలకు జన్మనిచ్చింది. వీరికి మొదటి కణుపులో ఒక బాబు ప్రస్తుతం రెండున్నర సంవత్సరాలు ఇప్పుడు కవలలు ఇద్దరు కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ సాయినాథ్ సజావుగా ప్రసవం చేశారు. ప్రస్తుతం తల్లిబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉన్నట్లు తెలిపారు. ఆ కుటుంబ సభ్యులు 108 పైలెట్ రాకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.